# నేడు గురుకుల ప్రవేశ పరీక్ష




28 ఏప్రిల్..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 11, ఫిబ్రవరి 2024 పేజీలు: 04

## అర్ధరాత్రి తహసీల్దార్ కార్యాలయంలో

# రికార్డుల తనిఖీలు








- దొంగ రిజిస్ట్రేషన్లు సృష్టించేందుకే పన్నాగం?
- రెవెన్యూ ఉద్యోగితో చేతులు కలిపిన టీఆర్ఎస్ మాజీ సర్పంచ్
- సంబంధిత రెవిన్యూ ఉద్యోగిపై ఏం చర్యలు తీసుకున్నట్లు?
- రెవెన్యూ రికార్డులతో సొంత కారులో పట్టుపడ్డ మాజీ సర్పంచ్ బొడ్క నాయక్
- పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నాం: అచ్చంపేట ఎస్సై
- రెవెన్యూ దొంగలకు వత్తాసు పలకడం ఏంటి?
- దోషులను చట్టపరంగా శిక్షించాలి: కాంగ్రెస్ నేతల డిమాండ్

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 10:

**అర్ధరాత్రి అచ్చంపేట నడిబొడ్డులో** ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో టిఆర్ఎస్‌కి సంబంధించిన మాజీ సర్పంచ్, రెవిన్యూ అధికారి అండదండలతో గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి కార్యాలయంలో రికార్డుల సోదాలు చేయడం వెనుక మతలాబు ఏంటని అచ్చంపేట ప్రజానీకం చర్చించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంఘటన స్థలానికి చేరుకొని ఈ అర్ధరాత్రి రెవెన్యూ కార్యాలయంలో నీకేంటి పనని మాజీ సర్పంచ్ బొడ్క నాయక్‌ను ప్రశ్నించడం జరిగింది. మిగతా 2లో..

## ఈవీఎంల పరిశీలన

# విజయవంతం

### కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

**వచ్చే పార్లమెంట్ ఎన్నికలను** దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి, 5 నుండి ప్రారంభమైన ఇవియంల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం వనపర్తి ఆర్డిఒ కార్యాలయ భవనంలో ఈ వి.యం మొదటి స్థాయి పరిశీలన పూర్తి కాగా అనంతర పక్కనే ఉన్న ఇవియం గోదాంలో ఈవియం లను భద్రపరచగ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,



ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇవియం ల ఫస్ట్ లెవల్ చెకింగ్ విజయవంతంగాదమిగతా 2లో..

## పెబ్బేరులో 30 పడకల ఆస్పత్రికి

# మంత్రి సానుకూలం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

**పెబ్బేరులో ఉన్న ఆరు పడకల** ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు. శనివారం అసెంబ్లీ ఆవరణలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం 44వ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగి క్షతగాత్రులైన వారిని మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లాల్సి వస్తోందని అందుకు అనుగుణంగా పెబ్బేరులో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని మంత్రిని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి అప్గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



# అర్ధరాత్రి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీలు



(మొదటిపేజీ తరువాయి..)

తక్షణమే పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి రెవిన్యూ కార్యాలయానికి పోలీసులను రప్పించారు. ఇట్టి విషయంపై అసలు రెవిన్యూ అధికారి హనుమంతు ఆ మాజీ సర్పంచ్ కు ఎందుకు పిలిపించుకున్నాడు అనే కోణంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామని అచ్చంపేట ఎస్సై తెలిపారు. ఇట్టి విషయంపై స్థానిక తహసీల్దార్ పాండు మాట్లాడుతూ.. అర్ధరాత్రి కార్యాలయంలో ఏ పనికి వచ్చారనే విషయంపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరిగిందన్నారు. అర్ధరాత్రి రెవెన్యూ కార్యాలయంలో ఏ పని మీద వచ్చారో పూర్తిస్థాయిలో విచారణ అనంతరం ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షించేందుకు వెనకాడ బొమ్మని తెలిపారు.

**మాజీ సర్పంచ్ సొంత కారులో విలువైన రెవెన్యూ దస్త్రాలు..**

రెవెన్యూ అధికారి అండదండలతో అర్ధరాత్రి రికార్డుల పరిశీలన అనంతరం టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బోడ్క నాయక్ రెవిన్యూ పత్రాలు పూర్తిస్థాయిలో సంబంధిత అధికారి ఇవ్వడం పట్ల తన సొంత కారులో తీసుకు వెళుతుండగా కార్తో సహ తన మొబైల్లో పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. రెండు రోజుల నుండి అర్ధరాత్రి రెవెన్యూ కార్యాలయంలో మిస్టరీగా ఉన్న విషయం నేటికీ తేలక పోడంపై పలువురు ఇట్టి విషయంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు మాజీ సర్పంచ్ రెవిన్యూ కార్యాలను ఎందుకు వచ్చాడు. రెవెన్యూ అధికారి హనుమంతు తనకు ఎందుకు సపోర్టు చేశాడు అన్న విషయంపై... పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామని అచ్చంపేట ఎస్సై తెలిపాడు. నేటికీ ఈ విషయం మిస్టరీగానే ఉండిపోయింది.

# నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి(నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 10:**

నేడు ఆదివారం రోజున 5వ. తరగతి గిరిజన, సాంఘీక, వెనుకబడిన(బి.సి) సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 వ. తరగతి అడ్మిషన్ కొరకై అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు టీటీడబ్ల్యూ ఆర్ జేసీ (పీటీజీ - బాలుర) మన్ననూర్ ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్ష సెంటర్ కోడ్ 241812 ద్వారా 384 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామం గిరిజన గురుకుల పాఠశాల /కళాశాల సెంటర్ కు కేటాయించబడిన విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్షకు హాజరజే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్స్, ప్యాడ్, బ్లాక్ లేదా బ్లూ పెన్, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ పైన పేర్కొనబడిన వాటిని పాటించాలని తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ పేద, మధ్య తరగతికి భరోసా

**- కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం ఫిబ్రవరి 10:**



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతికి కుటుంబాలకు భరోసా కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయించడం పేద మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు అలాగే సాగునీటి రంగానికి, 28,024 కోట్లు, దళితుల సంక్షేమానికి 21 వేల 874 కోట్ల కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులే కొలమానం అన్నారు.

# ఈవీఎంల పరిశీలన విజయవంతం

(మొదటిపేజీ తరువాయి..)

పూర్తి అయ్యిందని తెలిపారు. ఫిబ్రవరి 5నుండి 6 రోజుల పాటు ఈ.సి. ఐ.ఎల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మొదటి స్థాయి పరిశీలన చేయటం జరిగిందన్నారు. ఎఫ్.ఎల్.సి పూర్తి అయ్యాక అన్ని ఈవియం లు గోదాములో భద్రపరచి అందులో నుండి 15 ఈవియం లు సిబ్బంది శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తీసుకోవడం జరిగిందన్నారు. శిక్షణ కొరకు తీసుకున్న ఈ వి.యం లు కలెక్టరేట్ లోని ఈవి.యం గోదాం లో భద్రపరచడం జరిగింది. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.జే.పి నుండి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వెనాచారి, టి.డి.పి నుండి కే. శేఖర్, సి.పి. ఐ నుండి రమేష్, టిఆర్ఎస్ నుండి జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆవరణాన్ని శుభ్రపరిచిన జేఎన్టీయూ విద్యార్థులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఫిబ్రవరి 10**



పదరమండలం చిట్లకుంట గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రభుత్వం ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు కే పరమేష్ మరియు వారి బృందంతో కలిసి పాఠశాల ఆవరణంలో ఉన్న పరిసరాలను శుభ్రం చేసి చెట్లను నాటడం జరిగినది. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ముందు భవిష్యత్తులో ఏ దారిలో వెళ్లాలో వారి నిర్ణయాలను ఇప్పటినుండి నిర్ణయించుకోవా లని వారి భవిష్యత్తులో వారి జీవన శైలి ఏ రకంగా ఉండాలని విధానాన్ని మరియు వారి లక్ష్యం ఏ రకంగా ఉండాల్నో వారి మనసులో ఇప్పటి నుంచే ఉండాలని తెలియజేస్తూ పాఠశాల ఆవరణంలోని పచ్చదనం పరిశుభ్రత పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు దానితో పాటే జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ వారి వైస్ చాన్స్ లార్ కట్టా నరసింహారెడ్డి గారి ప్రోత్సాహంతో విద్యార్థుల ముందు భవిష్యత్తు కోసం పాఠశాలలో తాగునీటి సౌకర్యాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను, మరియు పాఠశాల ఆవరణములో గంద్రలయమును ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయిస్తామని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులైన వారి యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రొఫెసర్లైన జై సురేష్ కుమార్ , విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ అరుణ కుమారి ద్వారా ఏర్పాటుకు తోడ్పడుతున్నందుకు వారికి ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఆర్ జ్యోతి లాల్ , మరియు వారి ఉపాధ్యాయ బృందము ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

# బడ్జెట్లో బీసీలకు అధిక నిధుల కేటాయింపు పట్ల హర్షం

**హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్:**

ప్రభుత్వం అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు అధిక నిధులను కేటాయించడం పట్ల తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు 8,000 కోట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్య %8% ఇవ్వడం శుభ సూచికమని వారన్నారు. ఫెడరేషన్ల వారిగా బడ్జెట్ ను కేటాయించి నిధులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్నిహకోరారు. ఎంబీసీలకు ప్రస్తుత బడ్జెట్ లోనే 1000 కోట్లు నిధులను విడుదలహచేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, రాష్ట్ర సహాయ కోశాధికారి చుక్కల శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి రాణా నగేష్ సింగ్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ సంగ వీరప్ప, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి బాయమ్మ, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దుర్గ ప్రసాద్ నాయి, రాష్ట్ర కమిటీ సభ్యులు హరి తిలక్సింగ్ కాచి, మహిళా కమిటీ సభ్యురాలు మల్లు లలిత తదితర నాయకులు ఉన్నారు.



# ఘనంగా రామాలయ ప్రతిష్ట వార్షికోత్సవం

◆ ముత్యాలమ్మ, పెద్దమ్మ, సత్తెమ్మలకు బోనాలు ఎత్తిన భక్తులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 10:**

బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని రామాలయ ప్రతిష్ట వార్షికోత్సవాల కార్యక్రమాన్ని భక్తులు తెల్లవారుజామున 5 గంటల నుండి భక్తిశ్రద్ధలతో, సీత సమేత రాముడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు , కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు, అదేవిధంగా గ్రామంలోని అదే రోజు ప్రతిష్ట గావించబడ్డ గ్రామ దేవతలు ముత్యాలమ్మ పెద్దమ్మ సత్తెమ్మలకు, గ్రామ బొడ్రాయికి, స్త్రీలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తి మొక్కులు చెల్లించారు,కార్యక్రమంలో పిల్లలు పెద్దలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కిలారు రామకోటేశ్వరరావు, ఆలయ కమిటీ, పురోహితుడు మేడేపల్లి రామకోటయ్య చారి, కిలారు రవి,



శ్రీనివాసచారి, ఈదర వెంకటేశ్వర్లు, పెద్దప్రోలు మురళి, సర్పంచ్ నన్నక లక్ష్మి, కిలారు పండు, ఉపసర్పంచ్ గుడ్డురి ఉమా తదితరులు పాల్గొన్నారు.




# చౌడేశ్వరి మాత జాతరకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

◆ పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

పెబ్బేరు మండల కేంద్రంలో జరిగే చౌడేశ్వరి మాత జాతరకు భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చౌక్ నుండి వనపర్తి వెళ్లే రోడ్డును ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా రెండు రోజులపాటు పూర్తిగా మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూల్ వైపు నుంచి వనపర్తి వెళ్లే వాహనాలు సంత మార్కెట్, వినాయక నగర్ నుండి పిజెపి కాల్వ పక్కన నుండి వనపర్తి రోడ్ మీదికి డైవర్షన్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు భారీ వాహనాలకు, ట్రాక్టర్లకు అనుమతి లేదని ఇందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

# గావ్ చలో చందాపూర్..

◆ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్

◆ బిజెపి అధికార ప్రతినిధి పెద్దిరాజు



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత్ ప్రపంచంలోనే అయిదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మీడియా కో కన్వీనర్ పెద్ది రాజు అన్నారు. గావ్ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం చందాపూర్‌లో బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో ఒక్క అవినీతి మరక లేకపోవడం వల్లనే ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని ప్రజలకు వివరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి జెల్లీ చిన్న నరసింహ బూత్ కమిటీ అధ్యక్షులు డాకేష్ నాయకులు నారాయణ రాజశేఖర్ హరినాథ్ రెడ్డి వారాల రాఘవేందర్ వారాల సంపత్ వినోద్ తిరుమలేష్ శివ పాల్గొన్నారు.



# మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

◆ కాంగ్రెస్ నేత ఎండి. లతీఫ్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. లతీఫ్ అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,75, 891 కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థికమంత్రి బట్టి విక్రమార్క లు సమ న్యాయం కల్పించారని అన్నారు. అలాగే మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి మైనారిటీలు మరింత మద్దతు ప్రకటించి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థికమంత్రి బట్టి విక్రమార్క ఎమ్మెల్యే మెగా రెడ్డిలకు మైనారిటీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎండి. అస్లాం పటేల్, ఎండి. జహంగీర్, ఎండి. మన్సూర్, ఎండి, సమీర్, ఎండి. ఫజల్, ఎండి. ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.వి మోడల్ హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 (నేటి ఫోకస్ న్యూస్):**

మిర్యాలగూడ పట్టణం వాసవి నగర్ కాలనీలో గల యస్.వి మోడల్ హై స్కూల్ నందు స్వాపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్, పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి, ఇంచార్జ్ నాగలక్ష్మి మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతు పాఠశాల స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులుగా వారి యొక్క ఉత్సాహాన్ని నైపుణ్యాన్ని ప్రదర్శించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల చైర్మన్ గా లిఖిత, అక్షర, ప్రిన్సిపాల్ గా గోపీనాథ్, నంద కృష్ణ, కరస్పాండెంట్ గా నాగశ్రీ, ఎమ్మార్వో గా రేణు శ్రీ, ఎం.డి.ఓ గా భా ర్గవి, ఆర్జెడిగా అలేఖ్య, ఎం.ఈ.ఓ గా నిహారిక, డీ.ఈ.వో గా శ్రీ వర్ష, డిప్యూటీ డి.ఇ.ఓ గా ప్రవళిక, జాయింట్ కలెక్టర్ గా మీ భవాని, కలెక్టర్ గా నిర్మల, హెూమ్ మినిస్టర్ గా ప్రభువు శశాంక్ కుమార్, ఎడ్యుకేషనల్ మినిస్టర్ గా మనీషా, స్పందన, ఐ.టీ మినిస్టర్ గా విదు చంద్రకుమార్, చీఫ్ మినిస్టర్ గా మనీ కుమార్ రెడ్డి, ప్రైమ్ మినిస్టర్ గా నాస్రిన్, శివశంకర్, గవర్నర్ గా మేఘన, ప్రధానమంత్రిగా భాను ప్రసాద్, ఎమ్మెల్యేగా నందిని పాల్గొన్నారు. అన్ని రంగాలలో పాటిస్పేట్ చేసిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ అభినందించారు.



# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభ పురస్కారం-2024 అందుకున్న టీచర్ నర్సింలు..

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి, రిపోర్టర్ పి.మధుకర్ రెడ్డి**

ఆలూరి కల్చరర్ సోషల్ ఆర్గనైజషన్ తెలంగాణా ప్రభుత్వ భాష సంస్కృతి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 10న ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో సామాజిక సేవా రంగాల్లో సేవలు అందిచనా నర్సింలు హస్నాబాద్ రాయికోడ్ మండలం వారికి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభ పురస్కా రం 2024 సంస్థ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ గారు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి ప్రభుత్వ సంస్కృతి శాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ పద్మశ్రీ ఆచార్య కొలకూరి ఇనాక్ శత చిత్రలా నిర్మాత తుమ్మల పల్లి రామ్ సత్య నారాయణ ఇందిరా మొదలైన ప్రముఖులా చేతుల మీదుగా అందజేశారు





## శాంతి నిలయంలో దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -బోనకల్లు ఫిబ్రవరి 10:

రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని శాంతి నిలయంలో మానసిక దివ్యంగుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్స్ పార్టీ నాయకులు ఉమ్మినేని క్రిష్ణ మాట్లాడుతూ తంబూరు దయాకర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భూక్య సైదా నాయక్,చిలకా వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు చంద్ర వెంకటరావు,తోటకూర వెంకటేశ్వర్లు, కన్నేటి సురేష్,గొడుగు కృష్ణ,బోయినపల్లి మురళి,బిరెల్లి క్రిష్ణ,బిరెళ్ళి వాసు,భాగం నాగేశ్వరావు,బండి వెంకటేశ్వర్లు,బంధం తిరుపతిరావు, చింతపట్ల నరేష్,మచ్చా మురళి,బెజవాడ వెంకటేశ్వర రావు,చిలక శివ,ఊటుకూరు బాల క్రిష్ణ,జానీ పాషా,కరీం,అద్దంకి శేషగిరి తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ఫిబ్రవరి 10 (ఫోకస్ న్యూస్) :


మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి మేనమామ పల్లె పేరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా, శ్రీనివాస్ నగర్లోని కే.ఎస్.ఏ గార్డెన్స్ లో పేరెడ్డి నిర్యాణం కార్యక్రమం నిర్వహించారు అట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా డీ.సీ.ఎం.స్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు సమితి అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి పాల్గొని పేరెడ్డి చిత్రపటానికి పూలువేసి నివాళు లర్పించారు. వారి వెంట రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు కరీం, మండల రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు గడగొజు ఏడుకొండలు, చౌగాని బిక్షం గౌడ్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, రమావత్ వినోద్ నాయక్, బచ్చలకురి శ్రీనివాస్, చిన్నం రమేష్ బాబు, వీరయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# సీతానగరంలో పట్టపగలే దొంగతనం

- 91500/ నగదు,బంగారం దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు
- వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి చూసే సరికి తలుపులు పగలగొట్టి ఉన్న వైనం
- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇంటి యజమాని

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్,ఫిబ్రవరి 10





మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో మత్కాల అప్పారావు %o/శీ% వలరాజు అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో దొంగతనం జరిగింది.అప్పారావు భార్య పొదుపు సంఘం ద్వారా తీసుకున్న 21500,తమ మిర్చి అమ్మగా వచ్చిన 70000 వేల రూపాయలను తమ బీరువా లాకర్లో పెట్టుకొని వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం 9 గంటలకే చేనుకు వెళ్లడం జరిగింది.తిరిగి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తామ వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి చూసేసరికి తమ ఇంటి తలుపులు పగలగొట్టి బీరువా యెక్క లాఖరు పగలగొట్టి అందులో వారు దాచిపెట్టిన 91500 నగదుతోపాటు, రెండు బంగారు చెవి దిద్దులు దింగిలించుకెళ్ళారని అప్పారావు తెలిపారు. బాధితుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చోరీలు జరుగుతుండడంతో మండల వాసులు భయభ్రంతులకు గురవుతున్నారు.పోలీసు అధికారులు నిఘా పెంచాలని పలువురు కోరుతున్నారు.

## యువ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలి

- భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకలు ఫిబ్రవరి 10:



తెలంగాణాలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు యువ కుటుంబాలను దూరం చేయవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయ సిబ్బందికి పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అంజేశారు. ఈ స%శీ%దర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని రేషన్ కార్డుల ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తే మండలంలో దాదాపు 7 వేల యువ కుటుంబాల పైగా సంక్షేమానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. పెళ్లయిన వారి పేర్లను ఉమ్మడి కుటుంబం నుంచి తొలగిస్తేనే అప్పటి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేస్తామనడం, ఉమ్మడి కుటుంబంలో పేర్లు ఉంటే రేషన్ కార్డులు రావని చెప్పడంతో చాలా మంది కొత్తగా పెళ్లయిన వారు పాత కార్డులలో పేర్లను తొలగించుకున్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేసే ముందు అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేయాలని సిపిఐ మండల సమితి విజ్ఞప్తి చేస్తుందన్నారు. దశాబ్ద కాలంలో మండలంలో 7 వేల కుటుంబాలు ఏర్పడినట్లు ప్రాథమిక సమచారం ఉందన్నారు. సంక్షేమ పథకాలలో వివక్షకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని కోరారు. వీటితో పాటు తెలంగాణ ఉద్యమకారులను ఎఫ్ఐఆర్ లతో సంబంధం లేకుండా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అకెన పవన్, గుడేద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 10:

ఈ నెల 13 న సా" 3:00 గంటలకు నల్లగొండ లో జరగనున్న కృష్ణానది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం భారత రాష్ట్ర సమితి అధ్వర్యంలో,మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్వర్యంలో లో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మధిర నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.









## చిన్నబీరవల్లిలో అంగన్వాడి-2 సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 10:

బోనకల్ మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీలో గల అంగన్వాడి -2 సెంటర్ ను ఐసిడిఎస్ ఎసిడిపిఓ వీరభద్రమ్మ మరియు అంగన్వాడి సూపర్వైజర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏ.సి.డి.పి.ఓ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో గల వివిధ రకాల విషయ పరిజ్ఞాన షార్ట్ లు నిర్వహణ చాలా బాగుందని అంగన్వాడి సెంటర్ టీచర్ మర్సకట్ల మరియమ్మ మరియు ఆయా పద్మను అభినందించారు అంగన్వాడీలో జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు పిల్లల యొక్క విద్యా ప్రగతిని పిల్లల ద్వారా వారు నేర్చుకున్న కథలు, పాటలు ప్రత్యక్షంగా పాడించి వారి యొక్క నైపుణ్యాలను గమనించి అనేక కార్యక్రమాలు ద్వారా అభినందించారు రికార్డుల నిర్వహణ పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాలను గురించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ వీరభద్రమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ మర్సకట్ల మరియమ్మ, అంగన్వాడి -1 సెంటర్ టీచర్ ఎం నాగలక్ష్మి అంగన్వాడి ఆయా ఎం పద్మ అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బొమ్మకల్ ఫిబ్రవరి 10 (నేటి ఫోకస్ న్యూస్) :

మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డెపాక మల్లమ్మ వయస్స 70 సంవత్సరాలు గుండెపోటుతో మరణించారు, విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు బొమ్మకల్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి తమ ప్రగాడ సంతాపం తెలిపారు. వారి వెంట మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, పాక్స్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మారుతి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.